ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ప్రభుత్వ సర్వీసులు – ఎంఎ&యుడి శాఖ – వైద్య రీయింబర్స్‌మెంట్ – ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు, ఎన్‌యుడిపి, మాజీ విసి, శ్రీ బాపిరెడ్డి యొక్క అభ్యర్థనపై "కార్సినో లెఫ్ట్ బకల్ మ్యూకోసా" కు 20-02-2022 నుండి 01-03-2022 వరకు అపోల్లో ప్రోటాన్ క్యాన్సర్ సెంటర్ చెన్నై నందు తీసుకొన్న స్వీయ చికిత్సకు ఇది వరకే మంజూరు చేసిన రూ. 2,00,000/-ల మొత్తానికి అదనపు వ్యత్యాస మొత్తంగా రూ.8,64,099/- ల మొత్తాన్ని నియమావళి సడలిస్తూ మంజూరు ఇవ్వడమయింది - ఉత్తర్వులు – జారీ చేయడమయినది.

పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి (బి2) శాఖ

జి.ఓ.ఎం.ఎస్.నెం.51 **తేది:29.01.2025**

ఈ క్రింది వాటిని చదవండి:-

1. ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు, ఎన్‌యుడిపి, విసి నుండి 16-03-2022 మరియు 20-06-2023 తేదీలలో అందిన లేఖ నెం. 360/2023.
2. సాధారణ పరిపాలన (ఏఆర్) శాఖ, యు.ఓ.నోట్ నెం. 2160787/జిపడి01/ఏఆర్ఓఎస్-టిసిఓ (జిడిఎల్ఎన్/1/2023 ఏఆర్, తేదీ: 06-01-2025)

ఉత్తరువు:-

పైన పేర్కొన్న 1వ నిర్దేశంలో నెల్లూరు, నెల్లూరు పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థ, వైస్ ఛైర్‌పర్సన్ నివేదించిన పరిస్థితులు మరియు పైన పేర్కొన్న 2వ నిర్దేశంలో స్టేటింగ్ కమిటీ సిఫారసుల మేరకు, ప్రభుత్వం ఈ విషయాన్ని నిశితంగా పరిశీలించిన తరువాత 20/02/2022 నుండి 01-03-2022 వరకు చెన్నై అపోల్లో ప్రోటాన్ క్యాన్సర్ సెంటర్ నందు ఎన్‌యుడిపి, మాజీ విసి, శ్రీ టి. బాపిరెడ్డి యొక్క "కార్సినోమా లెఫ్ట్ బకల్ మ్యూకోసా" స్వీయ చికిత్స కోసం ఏపిఐఎంపి నియమావళి, 1972ను సడలించి ప్రత్యేక కేసుగా పరిగణిస్తూ ఇప్పటికే మంజూరు చేసిన రూ.2,00,000/-లకు అదనంగా రూ.8,64,099/- (ఎనిమిది లక్షల అరవై నాలుగు వేల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే)ల మొత్తాన్ని ఇందుమూలంగా మంజూరు చేయడమయింది.

2. నెల్లూరు, నెల్లూరు పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థ, వైస్ ఛైర్ పర్సన్ ఈ విషయంలో తదనుగుణంగా తదపరి చర్యను తీసుకోవాలి.

3. ఈ ఉత్తరువును ఆర్థిక (ఎఫ్ఎంయు – హెచ్ఎం + ఎఫ్డబ్ల్యు) శాఖ, యు.ఓ. నెం. ఎఫ్ఎంయు0పిసి (హెచ్ఎంఎఫ్1)/405/2023 (కంప్యూటర్ నెం.2147243) తేదీ: 18-07-2023 ద్వారా వారి సమ్మతితో జారీ చేయడమయింది.

(ఆంధ్రప్రదేశ్ గవర్నర్ గారి ఉత్తరువు మేరకు మరియు వారి పేరిట)

ఎస్.సురేష్ కుమార్

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (ఎఫ్ఎసి)

ఈ క్రింది వారికి:-

నెల్లూరు పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థ, నెల్లూరు.

ఈ క్రింది వారికి ప్రతులు:-

అకౌంటెంట్ జనరల్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్.

ఖాతాలు & చెల్లింపుల అధికారి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్.

ఆర్థిక (ఎఫ్ఎంయు – హెచ్ఎం & ఎఫ్డబ్ల్యు) శాఖ.

సాధారణ పరిపాలన (ఏఆర్) శాఖ.

ఎస్ఎఫ్/ఎస్సి (ఈ - 2088769)

// ఉత్తరువు మేరకు పంపడమయింది //

సం/-

విభాగాధికారి